| S.No. | Serial No of Document | Date of Registration | Area Acrs | Survey Nos |
|---|---|---|---|---|
| 01 | 4157 | 16 Apr 83 | 05 | 469 |
| 02 | 4376 | 20 Apr 83 | 05 | 470 |
| 03 | 4609 | 26 Apr 83 | 05 | 473 |
| 04 | 4634 | 27 Apr 83 | 05 | 474 |
| 05 | 5224 | 11 May 83 | 05 | 464 |
| 06 | 8295 | 14 Jul 83 | 05 | 475 |
| 07 | 8800 | 11 Aug 83 | 05 | 469 |
| 08 | 9333 | 23 Aug 83 | 05 | 470 |
| 09 | 9484 | 25 Aug 83 | 05 | 470 |
| 10 | 9514 | 26 Aug 83 | 05 | 474 |
| 11 | 9647 | 30 Aug 83 | 05 | 472 |
| 12 | 10132 | 08 Sep 83 | 05 | 475 |
| 13 | 10194 | 09 Sep 83 | 4.24 | 473 |
| 14 | 10480 | 15 Sep 83 | 5 | 476 |
| 15 | 11727 | 11 Oct 83 | 5.07 | 476,477<br>469 |
| 16 | 11751 | 12 Oct 83 | 5 | 472 |
| 17 | 11862 | 13 Oct 83 | 5 | 472 |
| 18 | 12091 | 22 Oct 83 | 5 | 472 |
| 19 | 12450 | 29 Oct 83 | 5 | 471 |
| 20 | 12650 | 08 Nov 83 | 5 | 464 |
| 21 | 12734 | 09 Nov 83 | 3.5 | 477 |
| 22 | 14069 | 08 Dec 83 | 5 | 486 |
| 23 | 14739 | 21 Dev 83 | 5 | 489 |
| 24 | 14818 | 21 Dec 83 | 5 | 485 |
| 25 | 554 | 21 Jan 84 | 5 | 486,489 |
| 26 | 882 | 01 Feb 84 | 5 | 477 |
| 27 | 1670 | 20 Feb 84 | 5 | 468 |
| 28 | 1733 | 21 Oct 84 | 2.5 | 468 |
| 29 | 3330 | 21 Mar 84 | 1 | 266 |
| 30 | 3332 | 31 Mar 84 | 4.5 | 477,486 |
| 31 | 4778 | 18 Apr 84 | 1 | 226 |
| 32 | 4846 | 18 Apr 84 | 5 | 463 |
| 33 | 6481 | 18 May 84 | 5 | 463 |
| 34 | 8102 | 26 Jun 84 | 5 | 463 |
| 35 | 8829 | 10 Jul 84 | 1 | 465 |
| 36 | 11564 | 18 Sep 84 | 3 | 466 |
| 37 | 11711 | 20 Sep 84 | 3 | 464 |
| 38 | 12176 | 01 Oct 84 | 5 | 462 |
| 39 | 12417 | 11 Oct 84 | 5 | 164,165 |
| 40 | 12806 | 19 Oct 84 | 2 | 462 |
| 41 | 13211 | 31 Oct 84 | 5 | 168,169 |
| 42 | 13744 | 15 Nov 84 | 2.5 | 227.233 |
| 43 | 13737 | 15 Nov 84 | 2.2 | 463 |
| 44 | 14618 | 05 Dec 84 | 5 | 166,168 |
| 45 | 196 | 04 Jan 85 | 2 | 227 |
| 46 | 265 | 07 Jan 85 | 4.5 | 165,227 |
| 47 | 565 | 19 Jan 85 | 1.5 | 459 |
| 48 | 1263 | 31 Jan 85 | 2.33 | 198,165 |
| 49 | 1238 | 31 Jan 85 | 2 | 227 |
| 50 | 2045 | 16 Feb 85 | 5 | 227 |
| 51 | 2701 | 04 Mar 85 | 5 | 171 |
| 52 | 3359 | 20 Feb 85 | 5 | 235,182 |
| 53 | 3564 | 23 Mar 85 | 2 | 479,176 |
| 54 | 3940 | 01 Apr 85 | 1.25 | 463,467 |

TOTAL:229.09

# DEVADA PLOT OWNERS WELFARE ASSOCIATION

(Regd. No. 1164/94)
Symphony School Campus
Kurmannapalem,
Visakhapatnam - 530 046 Phone : 87381

No. Cl/genl/96. Date : 20-10-96

## *CIRCULAR*

Dear Member,

At first instant during December 1993 along with a few plot owners (plots purchased from V.R. Gupta), the struggle for locating their plots at Devada village panchayat area, started having come to know that occupations are taking place as well acquisition for major C.B.T.P.S (Thermal Power Station) is under way. Our efforts to gain entry into the plots as well as to get proper response from the concerned failed, prompted us to form this Association to made public, in the interest of many a thousand of plot owners spread all over the state/country, to have a united fight into our legitimate claim over the plots purchased from V.R. Gupta, of Vishaka Valley Building Society Regd.No. 69/71 Visakhapatnam.

In this direction an advertisement was given on 10-9-94 for alerting plot owners to join hands to strengthen our struggle to identify ourselves as real owners of the plots legally. As response forth coming we registered our right over the purchased plots by forwarding our claim to recognise us as real and genuine owners, to all concerned authorities. The correspondence on the subjects so far dealt by way of submission on the following dates.

| | | | | |
|---|---|---|---|---|
| Ist List | Consists | 260 | Members | dt. 30-12-94 |
| 2nd List | Consists | 172 | Members | dt. 2-5-95 |
| 3rd List | Consists | 94 | Members | dt. 26-8-95 |
| 4th List | Consists | 59 | Members | dt. 14-3-96 |
| 5th List | Consists | 75 | Members | dt. 24-7-96 |

Thus all plot owners became members as on 24-7-96 included in the lists above mentioned and the authorities concerned are requested to consider our claim as legitimate owner of the plotted land whenever it falls under acquisition by the Government.

Besides scenting the malpractices of V.R. Gupta, Society, such as leasing back sold land to the local residents of the village taking advantage of non-occupation of the plot purchases for a decade, our association served legal notices to V.R. Gupta numbering 500 so far to restrict him and his associates to claim any compensation/ right over those plots in the process of settlements of any kind. All the concerned authorities are kept informed of the facts endorsing copies to them and getting acknowledgments for our record.

The association mooted the issue with local M.L.A.s and M.P.s as well as with the Revenue Minister, Andhra Pradesh from time to time. A representation to Sri N. Chandrababu Naidu was also sent on 10-10-95 and reminded on 24-7-96 for his intervention on the matter. The association is deeply considering to motivate the issue politically at all levels and invites worthy suggestions and involvement of members at large.

Action is under way to get the resurvey for the purpose for locating our plots. As it involved a lengthy process time consuming effort, the results will be expected in due course.

The association is striving for justice for the purchasers of plots to its best and its members in particular. So all the members are requested to mobalise the non-members to become members to strengthen our Association to fight the true cause politically and legally.

Ref No.................

Plot No. ..............

**Dr. G. S. Rao,**
President

# దేవాడ ప్లాట్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ (రి.నెం. 1164/94)

సింఫని స్కూల్ కేంపస్ - కూర్మన్నపాలెం, విశాఖపట్నం - 46, ఫోన్ నెం. 87381

No.C2/gen/97

Date : 0 SEP 1997

## సర్క్యులర్

డియర్ మెంబర్,

దేవాడ గ్రామంలో V.R. గుప్తా వద్ద నుండి మనము కొన్న స్థలములలో **''హిందూజా గ్రూప్ వారు థర్మల్ పవర్ ప్లాంటు (CBTPS)** ఏర్పాటు చేస్తున్నట్లు 1993 సం॥లో వినడం జరిగింది. ఈ విషయంపై నిజానిజాలు తెల్సుకొనుటకై మనకు స్థలములు అమ్మిన V.R. గుప్తా గారిని (విశాఖ వేలి బిల్డింగ్ సొసైటి, లలితా నగర్, విశాఖపట్నం-16) సంప్రదించుట జరిగింది. వారు అటువంటిది ఏమీలేదు అనిచెప్పారు. హిందూజా వారు మన భూములను ఎక్వైర్ చేస్తున్నట్లు మరలా వినడం జరిగింది. వెంటనే దానికి సంబంధించిన వార్ని కలసి విషయం తెల్సుకోవడం జరిగింది. V.R. గుప్తా చెప్పింది తప్పు అని, ఎక్విజేషన్ పార్టు జరుగుతుంది అని నిర్ధారించుకోవడం అయినది.

1994 సం॥ ఫిబ్రవరి నెలలో మా సొంత ప్లాట్లు విషయమై నష్ట పరిహారం కోసం లాండ్ ఎక్విజేషన్ అధికారికి లీగల్ నోటీసు జారీచేయడం జరిగింది. అంతే కాకుండా సంబంధిత అధికారులు అయిన జిల్లా కలెక్టరు, R.D.O, M.R.O (పెదగంట్యాడ), మరియు దేవాడ గ్రామ ప్రెసిడెంటు వార్కి విన్నపం పంపడం జరిగింది. ఇక మనకి ప్లాట్లు అమ్మిన V.R. గుప్తా ఆ స్థలముల నష్ట పరిహారము సొమ్ము చేజిక్కించు కోవటానికి ప్రయత్నములు చేస్తున్నట్లు తెలిసింది. అంతేకాక స్థానిక రైతులు అక్రమ ఆక్రమణలు చేస్తున్నట్లు తెల్సింది. ఈ తరుణంలో సంఘటిత శక్తి అవసరం అని భావించి ఈ అసోసియేషన్ ఏర్పాటుకు దారితీసింది.

సెప్టెంబరు 1994 సం॥ లో **దేవాడ ప్లాట్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్** ఏర్పాటు చేయడం జరిగింది. 10.9.94న ఈనాడు పేపరులో ప్రకటన యివ్వడం జరిగింది. ఈ భూముల విషయమై 10.9.94 నుండి 8.8.97 వరకు ఈ అసోసియేషన్‌లో జాయిన్ అయిన 864మంది సభ్యుల తరపున న్యాయపరమైన నష్టపరిహారం కోసం సభ్యుల తరుపున సభ్యుల ప్లాట్స్ విషయమై సంబందిత అధికారులకు **మెమోరాండముల** రూపంలో 8 లిస్టులు జారీ చేయడం జరిగింది.

### లిస్టులు పంపిన వివరములు

| | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| 1వ లిస్ట్ | 250 | మెంబర్స్ | తేది. 30.12.94 | 5వ లిస్ట్ | 75 | మెంబర్స్ | తేది. 24.07.96 |
| 2వ లిస్ట్ | 172 | ॥ | తేది. 02.05.95 | 6వ ॥ | 88 | ॥ | తేది. 04.11.96 |
| 3వ లిస్ట్ | 94 | ॥ | తేది. 26.08.95 | 7వ ॥ | 116 | ॥ | తేది. 23.02.97 |
| 4వ లిస్ట్ | 59 | ॥ | తేది. 14.03.96 | 8వ ॥ | 55 | ॥ | తేది. 06.08.97 |

V.R. గుప్తా మరియు అతని కుమారుడు వి. నారాయణమూర్తి (POWER OF ATTORNEY HOLDER) వీరు మనకి అమ్మిన భూములను, తిరిగి వేరొకరికి అమ్ముట మరియు లీజులకి యిచ్చుట జరుగుచున్నట్లు తెలియగా, అన్యక్రాంతములు జరగకుండా వుండుటకుగాను V.R. గుప్తా గార్కి, నష్టపరిహారంకి మనమే హక్కు దార్లమని LAO (CBTPS)కి తెలుపుతూ 751 లీగల్ నోటీసులను సభ్యుల తరుపున జారీ చేయిడమైనది.

### లీగల్ నోటీసులు పంపిన వివరములు

| | | |
|---|---|---|
| మొదటి విడత | 1నుండి 490 వరకు | తేది 26.3.96 |
| రెండవ విడత | 490నుండి 700 వరకు | తేది 12.2.97 |
| మూడవ విడత | 701నుండి 751 వరకు | తేది 10.4.97 |

మన స్థలముల విషయమై అమ్ముట కొనుట మొదలగు వాటికి పాల్పడిన వారిపై చట్టరిత్యా చర్య తీసుకొనబడునని, అంతేగాక ఆ Transactions చెల్లవని **లాయర్** ద్వారా మన అసోసియేషన్ తేది. 26.3.96న ఈనాడు పేపరులో **''లీగల్ నోటీస్''** హెడ్డింగుతో ప్రకటన యివ్వడం జరిగింది. 21.9.96 తేదీన ఈ అసోసియేషన్ కార్యాలయ ప్రాంగణంలో సభ్యుల మీటింగు జరిగింది. నష్టపరిహారం పొందే విషయంలో అవసరమైతే కలెక్టరేట్ వద్ద ''ధర్నా'' నిర్వహిద్దామని సభ్యుల అభిప్రాయం వివరించారు.

ఈ భూముల విషయమై స్థానిక MLAలకు MPలకు రాష్ట్ర రెవెన్యూ మంత్రి గార్కి అనేక మార్లు లేఖలు పంపడం జరిగింది. అంతేకాకుండా మన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గార్కి 10.10.95న, 24.7.96న, 24.8.97న ప్లాట్స్ విషయమై లేఖలు పంపడం జరిగింది.

ఈ అసోసియేషన్ స్థాపించిన దగ్గర నుండి సభ్యుల తరుపున ఈ అసోసియేషన్ లీగల్‌గా అన్ని పనులు చేసుకొని పోతూవుంది. విశాఖ వేలి బిల్డింగ్ సొసైటి వారి వద్ద నుండి సుమారుగా 3000 మంది దేవాడ గ్రామంలో ప్లాట్స్ కొన్నారు. మన అసోసియేషన్‌లో యిప్పటికి షుమారుగా 900 మంది సభ్యులు జాయిన్ అయ్యారు. మిగిలిన మిత్ర సభ్యులకు ఈ అసోసియేషన్ విషయం తెలియజేయవల్సిందిగా కోరుచున్నాము.

ఎక్విజేషన్ పార్ట్ యింకా కొనసాగుచున్నది. యిప్పటికి ఎక్విజేషన్ అయిన భూముల విషయమై నష్టపరిహారం కోసం ప్రయత్నము లు జరుగుచున్నవి. 1994 సం॥లో దేవాడలో భూమి గజము 1కి రూ॥ 20/- గావుండేది. ఇప్పుడు గజము 1కి రూ॥ 50/- గావుంది మరి మన భూములకు గవర్నమెంటు వారు మనకి నష్టపరిహారం చెల్లించే సమయంలో ఏధర నిర్ణయిస్తారోయింకా తెలియలేదు.

Name :  Ref. No. (Membership) : ...............

Plot No. :  Survey No. .......................

List No. ________ Serial No. in List ________ Date ____________, Legal Notice No.________ Date ____________

**PLEASE KEEP IT SAFE FOR FUTURE REFERENCE**

President
**Dr. G.S. Rao**

# దేవాడ ఫ్లాట్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్

(రి.నెం. 1164/94) సింఫని స్కూల్ కేంపస్ - కూర్మన్నపాలెం, విశాఖపట్నం - 46, ఫోన్ నెం. 0891 - 587381

No. C3/gen/98 **సర్క్యులర్-3** Date : 20-10-98

డియర్ మెంబర్,

దేవాడ గ్రామంలోని విశాఖ వేలీ బిల్డింగ్ సొసైటీ (V.R.Gupta) ద్వారా గతంలో మనం కొన్న స్థలములను HNPCL (Hinduja) CBTPS మరియు NTPC వారు థర్మల్ పవర్ స్టేషన్‌లు నిమిత్తమై ఎక్వైర్ చేయుచున్నారు. అందుకుగాను సభ్యుల తరపున అసోషియేషన్ ఇంతవరకు 1,044 మంది సభ్యుల తరపున 10 లిస్ట్‌లు (మెమొరాండములు) పంపడం జరిగింది. అంతేగాక 751 లీగల్ నోటీసులు జారీ చేయడం జరిగినది. వివరాలు ఈ దిగువన ఇవ్వబడినవి. మన ఫ్లాట్స్ విషయమై మనకు న్యాయం జరగాలని మరియు నష్టపరిహారం ఇవ్వాలని కోరుతూ స్థానిక M.R.O. (Pedagantyada), R.D.O., District Collector & సంబంధిత L.A.O. లకు పిటీషన్లు పెట్టడం జరిగింది. అంతేగాక స్థానిక M.L.A. లకు, M.P. లకు, మన రాష్ట్ర మంత్రులకు మరియు ముఖ్యమంత్రిగారికి 10-10-95న, 24-7-96న, 24-8-97న, 12-3-98న, 29-8-98న మరియు 31-10-98న మన ఫ్లాట్స్‌కు న్యాయం జరగాలని లేఖలు పంపడం జరిగినది.

## లిస్ట్‌లు పంపిన వివరములు

| | | | | | |
|---|---|---|---|---|---|
| 1వ లిస్ట్ | 260 మెంబర్స్ | తేది. 30-12-94 | 6వ లిస్ట్ | 88 మెంబర్స్ | తేది. 04-11-96 |
| 2వ లిస్ట్ | 172 మెంబర్స్ | తేది . 02-05-95 | 7వ లిస్ట్ | 116 మెంబర్స్ | తేది . 23-02-97 |
| 3వ లిస్ట్ | 94 మెంబర్స్ | తేది. 26-08-95 | 8వ లిస్ట్ | 55 మెంబర్స్ | తేది. 06-08-97 |
| 4వ లిస్ట్ | 59 మెంబర్స్ | తేది. 14-03-96 | 9వ లిస్ట్ | 63 మెంబర్స్ | తేది. 25-05-98 |
| 5వ లిస్ట్ | 75 మెంబర్స్ | తేది. 24-07-96 | 10వ లిస్ట్ | 62 మెంబర్స్ | తేది. 21-09-98 |

V.R. Gupta మరియు అతని కుమారుడు వి. నారాయణమూర్తి పవర్ ఆఫ్ అటార్నీ హోల్డర్ వీరు మనకి అమ్మిన భూములు, తిరిగి వేరొకరికి అమ్ముట మరియు లీజులకి ఇచ్చుట జరుగుచున్నట్లు తెలియగా, అన్యక్రాంతములు జరగకుండా వుండుటకుగాను V.R. గుప్తా గార్కి నష్టపరిహారంకి మనమే హక్కు దార్లమని LAO (CBTPS) కి తెలుపుతూ 751 లీగల్ నోటీసులను సభ్యుల తరపున జారీ చేయడమైనది.

## లీగల్ నోటీసులు పంపిన వివరములు

| | | |
|---|---|---|
| మొదటి విడత | 1 నుండి 490 వరకు | తేది. 26-3-96 |
| రెండవ విడత | 491 నుండి 700 వరకు | తేది . 12-2-97 |
| మూడవ విడత | 701 నుండి 751 వరకు | తేది. 10-4-97 |

మన స్థలముల విషయమై అమ్ముట, కొనుట మొదలగు వాటికి పాల్పడిన వారిపై చట్టరీత్యా చర్య తీసుకొనబడునని, అంతేగాక ఆ Transactions చెల్లవని లాయర్ ద్వారా మన అసోసియేషన్ తేది. 26-3-96న ఈనాడు పేపరులో ''లీగల్ నోటీసు'' హెడ్డింగుతో ప్రకటన ఇవ్వడం జరిగింది. 21-9-96 తేదీన ఈ అసోసియేషన్ కార్యాలయం ప్రాంగణంలో సభ్యుల మీటింగు జరిగింది. నష్టపరిహారం పొందే విషయంలో అవసరమైతే కలక్టరేట్ వద్ద ''ధర్నా'' నిర్వహిద్దామని సభ్యుల అభిప్రాయం వివరించారు.

V.R. Gupta మరియు అతని కుమారుడు వి. నారాయణమూర్తి కి ఇచ్చిన పవర్ ఆఫ్ అటార్నీని 23-1-98 న క్యాన్సిలు చేయడం జరిగినది. ఇప్పుడు అతని కుమారులలో ఒకరైన డాక్‌యార్డ్ ఎంప్లాయ్ వి.వెంకటరావు, అతని భార్య కలసి ఆఫీసు వ్యవహారాల్ని చక్కబెడుతూ ఏ కోణంలో జనాల నుండి డబ్బులు వసూలు చెయ్యాలా అని అహర్నిశలు కృషి చేస్తున్నారు. అంతేగాక ఇతను మనం కొన్న స్థలాలకి సంబంధించిన నష్టపరిహారపు సొమ్ము అతనికే చెందుతాదని ఆఫీసుల చుట్టూ తిరుగుతూ పిటీషన్లు పెడుతున్నాడట. V.R. Gupta దేవాడ గ్రామంలో 230 ఎకరాలు మాత్రమే కొనడం జరిగినది. కాని 550 ఎకరాలకి లే అవుట్ వేసి ఇండ్ల స్థలాలను అమ్మివేశాడు. సుమారుగా 3,200 డమ్మీ ప్లాట్సును అమ్మివేయటం జరిగింది. ఏవి డమ్మీ ప్లాట్సో మీరు పోల్చుకోవాలంటే ప్లాట్ నెంబర్స్ ఎ/, బి/ తో ఉన్నవి, మరియు గ్రూప్ సర్వే నెంబర్స్‌తో ఉన్నవి. ఇంకా వివరాలు అవసరమైతే అసోసియేషన్ వారిని సంప్రదించగలరు. ఇంకా విడ్డూరం ఏమిటంటే ఈ డమ్మీ ప్లాట్స్‌కి రిజిస్ట్రేషన్ కూడా చేయించి మరీ ఇచ్చారు. రిజిస్ట్రేషన్ అయ్యింది కదా అని ప్రజలు బాగా నమ్మారు. రిజిస్ట్రేషన్ డిపార్ట్‌మెంట్‌వారు ఈ విషయంలో గుడ్డిగా వ్యవహరించారు, వారికి కావాల్సింది రెవెన్యూ మాత్రమే. జనాలు మోసపోయినా పర్వాలేదు. రిజిస్ట్రేషన్ డిపార్ట్‌మెంట్ ఈ విధంగా ఉంది కాబట్టే ఇటువంటి వైట్ కాలర్ నేరాలు, మోసాలు జరుగుతున్నాయి.

అసోసియేషన్ స్థాపించిన దగ్గరనుంచి నేటి వరకు అన్ని పనులు పద్ధతిలో లీగల్‌గా చేసుకుపోతూ ఉంది. అసోసియేషన్‌కు మీ సలహా సహకారములు అందివ్వగలరని ఆశిస్తున్నాము. ఎక్విజేషన్ పార్ట్ ఇంకా కొనసాగుచున్నది. ఎక్విజేషన్ అయిన భూమికి సంబంధించి నష్ట పరిహారం కోసం ప్రయత్నములు జరుగుచున్నవి. మన అసోసియేషన్ ప్రారంభంలో (1994) దేవాడలో ఎకరాకు రూ.25,000 గా ధర ఉండేది. ప్రస్తుతం పరిసర ప్రాంతాలలో ఎకరా రూ.2 లక్షలుగా ఉంది. మన భూములకు 2 లక్షలకు పైనే కావాలని కోరుచున్నారు. ఇటీవల సింహాద్రి థర్మల్ పవర్ స్టేషన్ వారు ఎకరా ఒక్కింటికి 2 లక్షలు చొప్పున చెల్లించారు. మనకి సెటల్‌మెంట్ చేసేనాటికి ఏ ధర నిర్ణయిస్తారో వేచి చూద్దాం.

**మొదటి సర్క్యులర్ 10-9-96న పంపించడం జరిగింది. రెండవ సర్క్యులర్ 10-9-97న పంపించడం జరిగింది.**

Name :

Ref. No. (Membership) : ____________

Plot No. :

Survey No. ____________

List No. ________ Serial No. in List ________ Date ________

Legal Notice No. ________ Date ________

**PLEASE KEEP IT SAFE FOR FUTURE REFERENCE**

President

**Dr. G.S.Rao**

*Wish You A Happy & Prosperous New Year & Pongal*

# దేవాడ ప్లాట్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్

(రి.నెం. 1164/94, సంఘని స్కూల్ కేంపస్, పంతులుగారిమేడ, పాతగాజువాక, విశాఖపట్నం - 26. ఫోన్: 0891-587381

No.C4/GEN/2000 **CIRCULAR - 4** Date : 25.12.2000

డియర్ మెంబర్,

దేవాడ గ్రామంలోని విశాఖ వేలీ బిల్డింగ్ సొసైటీ (V.R.Gupta) ద్వారా గతంలో మనం కొన్న స్థలములను CBTPS మరియు NTPC Unit-1,2,3,4 వారు థర్మల్ పవర్ స్టేషన్‌లు నిమిత్తమై ఎక్వైర్ చేతయుచున్నారు. అందుకుగాను సభ్యుల తరపున అసోషియేషన్ ఇంతవరకు 1140 మంది సభ్యుల తరపున 12 లిస్టులు (మెమొరాండములు) పంపడం జరిగింది. అంతేగాక 751 లీగల్ నోటీసులు జారీ చేయడం జరిగినది. వివరాలు ఈ దిగువన ఇవ్వబడినవి. మన ప్లాట్స్ విషయమై మనకు న్యాయం జరగాలని మరియు నష్టపరిహారం ఇవ్వాలని కోరుతూ స్థానిక M.R.O (Pedagantyada), R.D.O., District Collector & సంబంధిత L.A.O.లకు పిటీషన్లు పెట్టడం జరిగింది. అంతేగాక స్థానిక M.L.A.లకు, M.Pలకు, మన రాష్ట్ర మంత్రులకు మరియు ముఖ్యమంత్రిగారికి 10.10.95న, 24.7.97న, 24.8.98న, 29.8.98న, 31.10.98న, 15.12.98న, 4.11.99న, 16.2.2000న, 1.11.2000న, మరియు 20.12.2000న మన ప్లాట్స్‌కు న్యాయం జరగాలని లేఖలు పంపడం జరిగినది.

## లిస్టులు పంపిన వివరములు

| | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|
| 1st list | 260 members | Dt: 30.12.94 | 5th list | 75 members | Dt : 24.07.96 | 9th list | 63 members | Dt: 25.05.98 |
| 2nd list | 172 members | Dt: 02.05.95 | 6th list | 88 members | Dt : 04.11.96 | 10th list | 62 members | Dt: 21.09.98 |
| 3rd list | 94 members | Dt :26.08.95 | 7th list | 116 members | Dt : 23.02.97 | 11th list | 65 members | Dt: 10.04.99 |
| 4th list | 59 members | Dt: 14.03.96 | 8th list | 55 members | Dt : 06.08.97 | 12th list | 31 members | Dt : 20.12.2K |

V.R.Gupta మరియు అతని కుమారులు వి.నారాయణమూర్తి, వి. వెంకటరావు, కోడలు వి. భ్రమరాంబ వీరు మనకి అమ్మిన భూములు తిరిగి వేరొకరికి అమ్ముట మరియు లీజులకి ఇచ్చుట జరుగుచున్నట్లు తెలియగా, అన్యక్రాంతములు జరగకుండా వుండుటకుగాను V.R.గుప్తా గార్కి, నష్టపరిహారంకి మనమే హక్కుదార్లమని LAO (CBTPS)కి తెలుపుతూ 751 లీగల్ నోటీసులును సభ్యుల తరపున జారీచేయడమైనది.

## లీగల్ నోటీసులు పంపిన వివరములు

మొదటి సారి : 1 నుండి 490 తేది. 26.3.96, రెండవసారి 491 నుండి 700 తేది 12.2.97, మూడవసారి 701 నుండి 751 వరకు తేది. 10.4.97

ఇనాం భూములకు సుప్రీం తెర అనే హెడ్డింగ్ తో ఈనాడులో ఒక వార్త వచ్చింది. (ఈనాడు 26.6.98) దాని ప్రకారము దేవాడలో వున్న సుమారు 5000 ఎకరాలు వక్ఫ్ బోర్డ్ వరమైనట్లు, విశాఖజిల్లా R.D.O కార్యాలయం వారు మనం కొన్న భూముల సర్వే నెంబర్లు మరియు ఇతర భూముల సర్వే నెంబర్లు కలిపి ఆ మొత్తం భూమి అంతా కూడా రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధించినదిగా పేపర్ ప్రకటన ఇవ్వటం (ఈనాడు 28.10.97) జరిగినది. వక్ఫ్ బోర్డువారు మరియు రాష్ట్ర ప్రభుత్వం వారు ఎవరికి వారు భూమి మాదే అన్నప్పుడు ఇనాం మరియు రైతుల సంగతేమిటి? వాళ్ళ దగ్గర కొన్న మన పరిస్థితి ఏమిటి? దీనిపై అసోషియేషన్ పై అధికార్లకి రిజిష్టర్డ్ లీగల్ నోటిసులు ద్వారా మన Existence ని తెలియజేయడమైనది. ఆ తరువాత G.O.M.S. No : 239 / 22-3-99 ద్వారా దేవాడ భూములను ఎకరా ఒక్కింటికి రెండు లక్షల పాతికవేలు నిర్ణయించి దానిని మూడు భాగాలు చేసిరి. ఒక్కభాగం వక్ఫ్ బోర్డు వారికి కనుక రూ॥ 75,000/- రెండో భాగం గవర్నమెంటు వారికి రూ॥ 75,000/- మూడోభాగం రూ॥ 75,000/-. ఇనాంలకు రైతులకు, ఆ ఇనాం రైతులకు వచ్చే వాటానే మనకి చెందుతుంది. ఆ ప్రకారం ఎకరానికి రూ॥ 75,000/- చొప్పన మనం కొన్న 300 గజాల స్థలం కి రూ॥7,500/- 100 Sqyards రూ 2,500/- ఈ రకమైన డబ్బు కూడా మనకు రాకుండా అక్కడి రైతులు కొంతమంది నాయకులు కుమ్మక్కై మనకొచ్చే సొమ్మును కాజేద్దామని చూచితిరి. ఆ విషయం తెలిసిన వెంటనే టెలిగ్రాఫిక్ మెస్సేజ్ ద్వారా 16.2.2000 న Chief Minister గారికి జిల్లా కలెక్టర్ గారికి తెలియజేయడమైనది. మరోసారి ఇలా జరిగితే 1.11.2000న టెలిగ్రాఫిక్ మెస్సేజ్ ఇవ్వటం జరిగింది. తదుపరి Paymentsను Stop చేయటం జరిగింది. మరో విషయం మూడోవంతు వాటా అని ఇంత వరకు చెప్పుకున్నాం దానిని Present Land మీద ఉన్న Enjoyerకి ఇమ్మని G.O. ఉందట, ప్రస్తుతం ఆ Land మీద మనం లేము. దీని మీద Petition పెట్టడం జరిగింది. ఆ వచ్చే మూడో వంతు వాటాకి ఇనాంలు, రైతులు, గుప్తా కొడుకులు, పరుగులు పెడుతున్నారు. అసలు వీళ్ళకి ఎంత మాత్రము సంబంధం లేదు. ఇనాంలు రైతులు ఏకస్తులై గుప్తాకి అమ్మారు. గుప్తా మనకి అమ్మాడు. ఆ ఆధారాలు మేం సంపాదించటం జరిగింది. కనుక మనమే హక్కుదారులం, నష్టపరిహారం సొమ్ము మనకి direct గా ఇవ్వటానికి అధికార్లకి ఇష్టం లేనప్పుడు Court లో deposit చెయ్యమని అడుగుచున్నాము.

సర్వే నెం. 181,182 పై enquiry కి మా లాయర్ తో 29.05.2000న దేవాడ వెళ్ళి సభ్యులు తరుపున representation ఇవ్వటం జరిగింది అలానే 29.05.2000 న సర్వే నెం 162, 227, 467లపై representation ఇవ్వటం జరిగింది.

కొంత మంది సభ్యులు లెటర్స్ వ్రాస్తున్నారు. డబ్బులు ఇచ్చేస్తున్నారట అని, ఇంత వరకు గుప్తా అమ్మిన స్థలంలకు ఎవరికి ఏరకమైన డబ్బులు ఇవ్వలేదని తెలియజేస్తున్నాము. ఈ అసోసియేషన్ స్థాపించి ఆరు సం॥లు దాటిపోయింది మీరు ఒక్కసారి మాత్రమే సభ్యత రుసుం చెల్లించియున్నారు. అసోసియేషన్ పరిపూర్ణ ఆరోగ్యంగా ఉండాలంటే తగినంత Funds అవసరం దానికి సభ్యులు ధన సహాయం అవసరం. విషయం Settle అయ్యేవరకు ఈ పోరాటం ఆగదు. మనది న్యాయపోరాటం సభ్యుల ఆలోచనలు, అండదండలు ఎప్పుడూ ఈ అసోసియేషన్ కు ఉండాలని కోరుచున్నాము.

**గమనిక : లీగల్ నోటీసు నిమిత్తం మీ తరుపున మేం ఖర్చు చేసిన సొమ్ము కొంత మంది సభ్యులు ఇంతవరకు చెల్లించలేదు. దయ చేసి ఆ సొమ్ము చెల్లించి అసోసియేషన్‌తో సహకరించివలసినదిగా కోరుచున్నాము.**

మొదటి సర్క్యులర్ 10.09.96 న, రెండవ సర్క్యులర్ 10.9.97 న, మడో సర్క్యులర్ 1.1.99 పంపించడం జరిగింది.

Name:........................................ Ref. No. (Membership):....................

Plot No:........................................ Survey No....................

List No:............... Serial No. in List............... Date............... Legal Notice No........... Date...............

**PLEASE KEEP IT SAFE FOR FUTURE REFERENCE**

*President*

**Dr. G.S. Rao**